ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 216

సోమవారంవారం 17 ఆగస్టు 2026 పేజీలు 8 వెల :

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెడీ.. నేటి అర్ధరాత్రి నుంచి విమాన సర్వీసులు

ఈ అర్ధరాత్రి నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వాణిజ్య సేవలు ప్రారంభం

విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 16)

ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా భోగాపురంలో కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్నాయి. దీనితో పాటు, విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లోని (ఐఎన్ఎస్ డేగా) ▶2లో



## సోనియా గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: అమిత్ షా

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 16)

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శలు గుప్పించారు. శనివారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా సోనియా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనను దేశ ప్రజలందరూ కళ్లారా చూశారని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గేయాన్ని అవమానించారని మండిపడ్డారు. ఆ పార్టీని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరని అన్నారు. వందేమాతరాన్ని అవమానించినందుకు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యలు సిగ్గుచేటని విమర్శించారు. రాజస్థాన్‌లోని చిత్తోర్‌గఢ్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ▶2లో

# స్థానికంలో బీసీ రిజర్వేషన్లు లేనట్లే..?

## చంద్రబాబు సంకేతాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 16)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా కూటమి నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ఈ మేరకు సంకేతాలిచ్చారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి అధికారంలోకి వస్తే వెనుకబడిన తరగతులకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే రాజ్యాంగ నిబంధనల ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పెరగడానికి వీలు లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు సూచనల మేరకు నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేటెడ్ కమిషన్ నివేదికతో బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించారు. అయితే శనివారం నివేదిక సమర్పించిన కమిషన్ ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను మరో నాలుగు శాతం మేర పెంపునకు ఇబ్బంది లేదని సూచించింది. దీంతో ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచనలో పడిందని అంటున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు 23.84 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు బీసీ జనాభాకు తగినట్లు మరో 3.82 శాతం మేర రిజర్వేషన్లు పెంచడానికి మాత్రమే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో మొత్తం బీసీ జనాభా 50.26 శాతం కాగా, ఆ లెక్కన 27.66 శాతం వరకు స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయడానికి సమస్య ఉండదని అంటున్నారు. అయితే ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట ఇచ్చారు.ఎన్నికల హామీ అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సివుంటుంది. ఇందుకు కుల గణన జరగాలి. దేశంలో 1931 తర్వాత ఎక్కడా కుల గణన చేయలేదని అంటున్నారు. ప్రస్తుతం ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, ఈ ప్రక్రియ ముగియడానికి మరో ఏడాది పడుతుందని భావిస్తున్నారు. ▶2లో



## బలిజ భవన్ కల్యాణ మండపాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 16)

నెల్లూరు సిటీ నియోజకవర్గం 15వ డివిజన్ బాలాజీనగర్‌లో బలిజ, కాపు, తెలగ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బలిజ భవన్ కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తితిదే మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరంలతో కలిసి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ భవనం వెనుక దశాబ్దాల చరిత్ర ఉందని గుర్తుచేశారు. 1979లోనే ఈ భవనం కోసం స్థలాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బలిజ భవన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ▶2లో






## చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 16)

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రవారిపాలెం మరియు సమీప గ్రామాల్లో ఏనుగుల గుంపు సంచారం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. శేషాచలం అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఈ ఏనుగులు రాత్రివేళల్లో పంట పొలాలపై పడి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నాయి. ఈ విషయంపై స్పందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ▶2లో

# 'మేధో నక్సల్స్'తో ముప్పు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 16)

'ఎర్రకోటలో త్రివర్ణ పతాకం నీడన నిల్చుని దేశంలోని రాజకీయ పార్టీలన్నింటినీ ప్రార్థిస్తున్నా. అభ్యర్థిస్తున్నా. వీలైనంత త్వరగా అసెంబ్లీ, పార్లమెంట్లలో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేసేందుకు సహకరించండి. వారిని గౌరవించే కార్యక్రమంలో మీరూ భాగస్వాములు కండి. ఆ కీర్తిని మూటగట్టుకోండి. క్రెడిట్‌ను తీసుకోండి' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో యువత పాలుపంచుకోవాలని సూచించారు. దేశంలో సాయుధ నక్సలిజాన్ని నిర్మూలించామని, అయితే మేధో నక్సలిజం ఇంకా పొంచి ఉందని, దాని నుంచి ప్రమాదం పోలేదని ప్రధాని హెచ్చరించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై శనివారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీంతో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ (17సార్లు) తర్వాత అత్యధికంగా 13 సార్లు జాతీయ జెండాను ఎగరేసిన ఘనతను మోదీ సొంతం చేసుకున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన ▶2లో



సాయుధ నక్సలైట్లను అంతమొందించాంగానీ.. వీరింకా పొంచి ఉన్నారు

ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ హెచ్చరిక

మహిళా రిజర్వేషన్ల అమలుకు మద్దతివ్వాలని రాజకీయ పార్టీలకు పిలుపు

ఉజ్వల భారతానికి 'సప్తధార'

అగ్ర దేశాల సరసన చేరేందుకు 7 మార్గాలను అనుసరించాలని ప్రజలకు పిలుపు

యువతపై వరాల జల్లు

పౌర రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని వెల్లడి

13వసారి జాతీయ జెండా ఆవిష్కరణ

ఖర్గే, రాహుల్ గాంధీ గైర్హాజరు

దిల్లీలోని ఎర్రకోట వద్ద విద్యార్థులతో కరచాలనం చేస్తున్న ప్రధాని మోదీ

## ప్రభుత్వాల సెన్సార్‌షిప్‌పై ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం.. ఇక అన్నీ పబ్లిక్




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 16)

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. కంటెంట్ తొలగింపు లేదా పరిమితులపై ప్రభుత్వాల నుంచి వచ్చే అభ్యర్థనలను యూజర్లకు మరింత స్పష్టంగా కనిపించేలా చేస్తామని ప్రకటించారు. ఆన్‌లైన్‌లో ప్రభుత్వ జోక్యం, కంటెంట్ నియంత్రణ వంటి అంశాల్లో పారదర్శకతను పెంచే ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టారు.ఈ కొత్త మార్పుల గురించి ఎక్స్‌లో పోస్ట్ చేసిన మస్క్, "ప్రభుత్వాలు కోరిన ఏ సెన్సార్‌షిప్ అయినా ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది" అని తెలిపారు. దీని ప్రకారం, ఏ ప్రభుత్వ ఏజెన్సీ పోస్టులను తొలగించాలని కోరింది, ఏ ఖాతాలపై పరిమితులు విధించాలని అడిగింది వంటి వివరాలను యూజర్లు నేరుగా చూడగలుగుతారు. వీలైతే, ఆ అభ్యర్థనల వెనుక ఉన్న చట్టపరమైన కారణాలు లేదా సమర్థనలను కూడా వెల్లడించనున్నట్లు ఎక్స్ తెలిపింది.ఎక్స్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి ఆన్‌లైన్ కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తున్నారు, ర్యాంక్ ఇస్తున్నారు. ▶2లో



## యువశక్తిని వాడుకుంటే విశ్వగురువులం భాగవత్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 16)

దేశ యువత మనకు సంఖ్యాపరమైన వరమని, యువశక్తిని సరైన రీతిలో వాడుకుంటే విశ్వగురువుగా భారత్ అవతరిస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) అధిపతి మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఒకవేళ వారి శక్తిసామర్థ్యాలను తగిన విధంగా వాడుకోకపోతే మాత్రం అది దేశానికి భారీ గుదిబండ అవుతుందని, ప్రస్తుత యువతరం మరో ▶2లో

## ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

హార్మూజ్ జలసంధిపై మాటల యుద్ధం

హార్మూజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టి కౌంటర్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 16)

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన తన సొంత భద్రత గురించి ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ పరిణామం ▶2లో



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

17.08.26 సోమవారం


# మన ఒంగోలు... మన గౌరవం...!




### చారిత్రక నగరానికి చిరస్మరణీయ వేడుకలు
### ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
### మంత్రి స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు
### అట్టహాసంగా వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 16)**

ఒంగోలుకు ఎంతో చారిత్రక విశిష్టత ఉందని, ఈ ఘన చరితను చాటి చెప్పేలా, చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచేలా నిర్వహించే వేడుకలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి సెప్టెంబర్ 30వ తేదీకి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అట్టహాసంగా జరిగింది. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు ఏఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, ఇతర ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొంత ఊరు అంటే ప్రతి ఒక్కరికీ ఎంతో ఇష్టం ఉంటుందన్నారు. గ్రామం నుంచి పట్టణముగా, నగరంగా అభివృద్ధి చెందిన మన జిల్లా కేంద్రమైన ఒంగోలుకు కూడా గొప్ప చరిత్ర ఉందన్నారు. ఈ నగరం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో మహిళల భద్రత, శాంతిభద్రతలలో మేటిగా నిలుస్తూ అత్యంత జీవనానుకూల నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ మన ఒంగోలు – మన గౌరవం అన్నారు. ఈ నగర గొప్పతనాన్ని భావితరాలకు తెలిపేలా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఒంగోలు నగరాన్ని అత్యంత సుందరీకరణ చేస్తున్నట్లు తెలిపారు. సుందర నగరం అంటే మన ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. ఈ ఏడాది డిసెంబర్లో ఒంగోలు నగరంలోనే ప్రపంచ బాలల తెలుగు మహాసభలు ఉన్నాయని, వచ్చే అతిథులకు మన నగర గొప్పదనాన్ని తెలిపేలా కూడా ఈ వేడుకలు, సుందరీకరణ, అభివృద్ధి పనులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 ఏళ్ల నాటి తాగునీటి పైపు లైన్లను మారుస్తున్నామని, మరో 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను చేస్తున్నామని చెప్పారు. డ్రైనేజీలను నిర్మిస్తున్నామన్నారు. మంగమూరు రోడ్డు, శ్రీనివాస థియేటర్, ట్రంకు రోడ్డు, కొత్తపట్నం రోడ్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటికే శానిటేషన్, విద్యుదీకరణ, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి చేశామన్నారు. ఈ అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ క్రమంలో నిర్వహించే 150 ఏళ్ల వేడుకలలో నగరానికి చెందిన వివిధ రంగాలలోని ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ వేడుకలు ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ వేడుకల నిర్వహణ, అభివృద్ధి పనులకు సంబంధించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు, మాజీ మేయర్ గంగాడ సుజాత, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.




## విద్యార్థుల కష్టాలు చూసి చలించిన డీజేఆర్ ట్రస్ట్

### 60 మంచాలు అందజేత
### డీజేఆర్ ట్రస్ట్ సేవలో మరో ముందడుగు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 16)**



అవసరంలో ఉన్న విద్యార్థులకు ఆపన్నహస్తం అందించింది డీజేఆర్ ట్రస్టు. ఒంగోలులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు నేల పై పడుకుంటున్న విషయం తెలుసుకున్న డీజేఆర్ ట్రస్ట్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సతీమణి దామచర్ల నాగసత్యలత వెంటనే స్పందించారు. యుద్ధప్రాతిపదికన రూ.4 లక్షల విలువైన 60 ఇనుప మంచాలను సిద్ధం చేయించి విద్యార్థులకు అందించారు. వసతులు లేవని బాధపడుతున్న విద్యార్థులకు.. డీజేఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఒంగోలులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలకు 60 ఇనుప మంచాలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, డీజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు అనిషాలక్ష్మీ, తనూజాలక్ష్మీ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ.. అద్దె భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలకు భాగ్యనగర్‌లో రూ.4.5 కోట్లతో నూతన భవనం ▶4లో

## నందిగుంటపాలెంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

### ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు
### కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే సాంబశివరావు

**(షణ్ముఖ వెలుగు, కారంచేడు, ఆగస్టు 16)**

మండలంలోని నందిగుంటపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ▶4లో



## ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష

### పేదల విద్య, వైద్యం ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట
### సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేస్తుంటే వైసీపీ ఓర్వలేకపోతోంది
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 16)**

ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆకాంక్ష అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కాకుటూరు వారిపాలెంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ని మంత్రి ప్రారంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష. పేదల విద్య, వైద్యం ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. వైసీపీ హయాంలో పేద ప్రజల ఆరోగ్యానికి గాలికొదిలి వైద్య శాఖను నిర్లక్ష్యం చేశారన్నారు. నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మందులు కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ▶4లో

## ఉత్కంఠ భరితంగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

### విజేతలకు ట్రోఫీ అందజేసిన లంకా దినకర్, డాక్టర్ చంద్రశేఖర్




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 16)**

గత అయిదు రోజులుగా ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతున్న యోనెక్స్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ 2026 అండర్ 19 బాల బాలికల బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఎంతో ఉత్కంఠ భరితంగా నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ఫైనల్ మ్యాచ్లో బాలబాలికలు పోటీలు పడి ఆడారు. వీక్షకుల అర్షద్వానాలు, చప్పట్లతో ఫైనల్ పోటీలు ఉత్కంఠభరితంగా ముగిసాయి. ఫైనల్ మ్యాచ్‌ల ముగింపు అనంతరం లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురలీకృష్ణ మాట్లాడుతూ మిక్సడ్ డబుల్స్ ఫైనల్స్‌లో ప్రకాశం జిల్లా కు చెందిన ▶4లో

# ఉత్కంఠ భరితంగా ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు







కరామత్ హుల్వాక్, గుంటూరుకు చెందిన దీపిక విజేతలుగా లక్ష్మి వైశాక్, స్ఫూర్తి రన్నర్స్ గా నిలిచారాని, బాలికల సింగిల్స్ లో కాకినాడ కు చెందిన త్రిషిష్టా దీపతి విజేతగా, కాకినాడకు చెందిన విజయలక్ష్మి రన్నర్‌గా నిలిచారాని, అలాగే బాలుర సింగిల్స్‌లో విశాఖపట్నం కు చెందిన లక్ష్మి వ్యాషక్ విజేతగా, వెస్ట్ గోదావరికి చెందిన లక్ష్మి శ్వేతన్ రన్నర్‌గా, బాలికల డబుల్స్ వెస్ట్ గోదావరికి చెందిన రుత్విక, వెస్ట్ గోదావరికి చెందిన మనోజ విజేతలుగా, సిరి హాసిని, స్ఫూర్తి రన్నర్స్‌గా నిలిచారాని, బాలుర డబుల్స్‌లో విశాఖపట్నం చెందిన లక్ష్మి వ్యాషక్, విశాఖపట్నంకు చెందిన కె రాహుల్ విజేతలుగా, అభిషేక్ లక్ష్మి శ్వేతన్ రన్నర్స్‌గా నిలిచినట్లు మురళి కృష్ణ తెలిపారు. టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమ అమలు చైర్మన్ లంకా దినకర్, ఒంగోలుకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ చంద్ర శేఖర్ చేతుల మీదగా ట్రోఫీలు ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ పోటీల నిర్వహణను అభినందించారు. ఒంగోలులో అత్యాధునిక వసతులు శిక్షణ అందిస్తూ ప్రకాశం జిల్లాలో బ్యాట్మెంటన్ ఆటలలో ఔత్సాహిక చిన్నారులను తీర్చిదిద్ది వారికి శిక్షణ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను అందిస్తున్న లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ వారి టీమును లంకా దినకర్ అభినందించారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే టోర్నమెంట్స్‌లో పట్టుదలతో ఆడి తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన అవసరం క్రీడాకారులకు ఉండాలన్నారు. తదనుగుణంగా క్రీడాకారులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయని క్రీడాకారులు అత్యుత్తమ స్థాయిలో పోటీలలో పాల్గొని రాష్ట్రానికి పేరు తేవాలని కోరారు. లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ అందిస్తున్న శిక్షణను అందిపుచ్చుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొందాలని ఆకాంక్షించారు. లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ మాట్లాడుతూ గత అయిదు రోజులుగా లార్డ్ కృష్ణలో జరుగుతున్న బ్యాట్మెంటన్ పోటీలను విజయవంతంగా పూర్తి చేసిన క్రీడాకారులకు క్రీడా అభిమానులకు, తల్లిదండ్రులకు వీక్షకులకు ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, కార్యదర్శి పి విజయకృష్ణ, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళీకృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రఘుబాబు, అశోక్‌రెడ్డి, దండు శ్రీనివాసరావు, కోడె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో ప్రఖ్యాత తుమ్మలచెరువు పీర్ల దర్గాలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో వెలుగొండ ప్రాజెక్ట్ నీటి విడుదల సందర్భంగా నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు రాకూడదని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాలు కాలంలోనే మార్కాపురం జిల్లా సాధించామని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసి వచ్చే పది రోజుల్లో నీటిని కూడా విడుదల చేస్తామన్నారు. హార్టికల్చర్ హబ్ ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రకటించిందని తద్వారా వచ్చే రెండు మూడు సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గంలో హార్టికల్చర్, దాని అనుబంధ రంగాలలో వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా రాబోతున్నాయన్నారు. తద్వారా ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే ఇంటింటికి పైప్ లైన్ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో నియోజకవర్గంలో ఇంటింటికి పైప్ లైన్ పూర్తి చేసి తాగునీరు అందిస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్న చిన్న విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా పనిచేసి నూరు శాతం స్ట్రైక్ రేటుతో గెలవాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడి ఆకాంక్ష





కల్పిస్తున్నామన్నారు. పి 4 తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు పేదలకు మేలు చేస్తుంటే..వైసీపీ ఓర్వలేక రాష్ట్రంలో శవ, కుల రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. వైసీపీ ఓ విషవృక్షం ప్రజలు దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని లేకుంటే రాష్ట్రానికి ప్రమాదకరమని మంత్రి స్వామి అన్నారు.

## నందిగుంటపాలెంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు




పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తూ, గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ జజ్జర మహేష్, దక్కుమళ్ల ఇస్మాయిల్, కందుల యోహాను, బి అవినాష్, జె అనిల్, వై సుధీర్, వి సుధాకర్, ఎన్ రాంబాబు, కె మహేశ్వర్‌రావు, ఎన్ భాగ్యరాజు, ఎన్ పవన్‌కుమార్, వి రాజు, యారం సుబ్బయ్య, తదితరులు ఉన్నారు.

### పట్టిసీమతో ఆరుతడి పంటలకు భరోసా

ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి చేస్తున్నారని తెలిపారు. తాము కౌలు రైతులుగా ఉన్నామని, ఎన్ఎస్పీ కాలువకు తమ భూములు చివరి ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. కొమ్మమూరు కాలువ ద్వారా పట్టిసీమ ప్రాజెక్టు నీరు తమకు కొండంత అండగా నిలుస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో పలు ప్రాంతాల్లో పంటలకు చుక్కనీరు లేక ఇబ్బందులు ఎదురైన సమయంలో తమ ప్రాంతంలో ఆరుతడి పంటలకు పట్టిసీమ నీరు వరంగా మారిందన్నారు. సాగునీటి సౌకర్యంతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారని, జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ ఖాసిం సాహెబ్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి, ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నేత అమర్నేని సుబ్బారావు, నూకతోటి ఆదెయ్య, నూకతోటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలకు విద్యార్థులకు శిక్షణ చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)

జ్ఞానగీతగా భగవంతుని దివ్యవాణిగా పేరొందిన భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులకు తరగతుల వారీగా అధ్యాయాల వారీగా శిక్షకుల ద్వారా నేర్పించి వారిని భగవద్గీత కంఠస్థ పోటీలకు పంపనున్నట్లు చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులకు భగవద్గీత ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. విద్యార్థులలో కథా సాహిత్యం పట్ల ఉన్న ఆసక్తిని గమనించిన స్వామి సత్యాత్మానంద విద్యార్థులే స్వయంగా కథలను చెప్పగలిగే విధంగా ప్రోత్సహిస్తున్నారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు జరిగే శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జ్ఞానవంతులుగా ఎదగాలని కోరారు.

## విద్యార్థుల కష్టాలు చూసి చలించిన డీజేఆర్ ట్రస్ట్

మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించే దిశగా డీజేఆర్ ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. డీజేఆర్ ట్రస్ట్ దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ.తన కుమార్తె పుట్టినరోజు వేడుకలు ఇక్కడ నిర్వహించేందుకు వచ్చిన సమయంలో విద్యార్థులు నేలపై నిద్రిస్తున్నది చూసి చలించిన తాము.. వెంటనే మంచాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, భవిష్యత్తులో కూడా డీజేఆర్ ట్రస్ట్ తరపున మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చదువుతో పాటు సౌకర్యాలు కూడా అందితేనే విద్యార్థుల భవిష్యత్తు మరింత వెలుగొందుతుందని.. డీజేఆర్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బండారు మదన్, మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ బడుగుల బాంధవుడు గౌతు లచ్చన్న

## లచ్చన్న పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం

(షణ్ముఖ వెలుగు, శ్రీకాకుళం, ఆగస్టు 16)

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు ఆయనకు ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, స్వాతంత్ర్యానంతరం బడుగు, బలహీన వర్గాలు, బీసీలు, రైతులు, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు చిరస్మరణీయమని మంత్రి పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా ఈ ప్రాంతానికే కాకుండా రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలు గర్వకారణమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన లచ్చన్న ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. బీసీలకు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలన్న లచ్చన్న ఆశయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో ఎదగాలంటే విద్య అత్యంత కీలకమని, ప్రతిభ ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనగాని సత్యప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చాటిన 125 మంది విద్యార్థులకు రూ.25 లక్షల నగదు పురస్కారాలు అందించడం అభినందనీయమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించడం అంటే వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమేనని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదిగి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి అచ్చెన్నాయుడు నగదు పురస్కారాలను అందజేసి అభినందించారు. బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన సర్దార్ గౌతు లచ్చన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం
### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు




# కంభంలో చెకుముకి సైన్స్ సంబర సంబరాలు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 16)

జన విజ్ఞాన వేదిక కంభం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చెకుముకి సైన్స్ సంబరాలు 2026 గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వరికుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్సుపై అందరూ అవగాహన పెంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పారు. ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికితీయటానికి ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. కోశాధికారి మస్తాన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల యాజమాన్యాలు మరియు తల్లిదండ్రులు ఇటువంటి పరీక్షలు రాయడానికి పిల్లలకు సహకరించాలన్నారు. ఉపాధ్యక్షులు పార్థసారథి మాట్లాడుతూ ఆగస్టు 27వ తేదీన పాఠశాల స్థాయి, సెప్టెంబర్ 11 మండల స్థాయి, సెప్టెంబర్ 27 జిల్లా స్థాయి నవం నవంబర్ 1, 2, 3వ తేదీలలో రాష్ట్రస్థాయి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి సభ్యులు సుబ్బారెడ్డి, ఉస్మాన్ బేగ్, మహబూబ్ బాషా, రంగసాయి, రంగనాయకులు, పార్వతీశం, హర్ష, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు జిల్లా యూనిట్‌గా నిర్ణయించాలి

**శాస్త్రీయత లేని బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక**

**బీసీ వాటా పెంపు పై చంద్రబాబు హామీ నిలబెట్టుకోవాలి**

**ఓబిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వీరభద్రాచారి డిమాండ్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల వాటా పెంపుపై ఏర్పాటు చేసిన ఏక సభ్య డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదిక లో శాస్త్రీయతలేదని, బీసీ ప్రయోజనాలకు ఎలాంటి భద్రతా, బాధ్యత లేని నివేదిక సమర్పించిన మిశ్రా నివేదిక బీసీ ప్రయోజనాలను కాపాడలేకపోయిందని ఓబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు సర్పంచ్ ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి వీరభద్రాచారి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సంఘం కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ 50% రిజర్వేషన్లు మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు ఉందని తెలిసి కూడా ప్రభుత్వం 34% ఇస్తామని మభ్య పెట్టడం సరికాదని నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, బీసీ రిజర్వేషన్లు జిల్లా యూనిట్ ప్రాతిపదిక గా కేటాయింపు చేయాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండలం యూనిట్‌గా రిజర్వేషన్ కేటాయిస్తే బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జిల్లా యూనిట్‌గా బీసీ రిజర్వేషన్‌లు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో జనాభాలో 50.25 శాతం బీసీలు ఉన్నారంటూ ఇచ్చిన నివేదికలో కూడా వాస్తవం లేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పై మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదిక పై ప్రభుత్వం బీసీ సంఘాలతో నివేదికను పునః సమీక్షించాలని, నివేదిక వివరాలను బహిరంగ పరచాలని, ఆ తర్వాతే అమలు చేయాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు. త్వరలో జిల్లాల వారీగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మిశ్రా నివేదిక పై ప్రభుత్వం తీరు పై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, ప్రభుత్వానికి బీసీల ఆకాంక్షలతో కూడిన నివేదికన సమర్పిస్తామని వీరభద్రాచారి తెలిపారు. బీసీలకు మాటిచ్చిన చంద్రబాబు తక్షణమే బీసీ వాటా పెంపు కై చర్యలు తీసుకొని మాట నిలబెట్టుకోవాలని వీరభద్రాచారి గుర్తు చేశారు. నిరంతరం బీసీల మద్దతు పొందుతూ బీసీలను తాత్కాలిక ప్రయోజనాలతో ముంచుతూ నిజమైన రాజకీయ ప్రయోజనాన్ని కాపాడలేకపోతే బీసీల మద్దతు కోల్పోతారని హెచ్చరించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే గతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కంటే నాలుగు సీట్లు అయినా చంద్రబాబు బీసీలకు ఎక్కువ ఇవ్వాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో పచ్చదనం పరిమళం

## మొక్కలు నాటిన గ్రీన్ స్పోర్ట్స్‌మన్ సయ్యద్ మహమ్మద్ రఫీ



(షణ్ముఖ వెలుగు, గుంటూరు, ఆగస్టు 16)

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ గుంటూరులో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రీన్ స్పోర్ట్స్‌మన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన సయ్యద్. మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులను స్మరించుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రఫీ పేర్కొన్నారు.

**స్వాతంత్ర్యాన్ని కాపాడినట్టే.. ప్రకృతిని కూడా కాపాడాలి**

ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలి" అని ఆయన అన్నారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం జెండా ఆవిష్కరణ, వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా "దేశభక్తితో పాటు పర్యావరణ భక్తి కూడా అవసరం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి దంపతులు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 16)

హైదరాబాదులోని జేఆర్‌సీ కన్వెన్షన్‌లో ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కుమార్తె జనని, సూర్యతేజల వివాహ వేడుక జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# లింగారెడ్డి కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలో సెల్ఫ్ అటెండెన్స్, బోర్డుఏర్పాటు

## ప్రధానోపాధ్యాయుడు ఎస్కె మౌలాలి

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 16)

తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మౌలాలి సెల్ఫ్ అటెండర్స్ బోర్డును సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కె మౌలాలి మాట్లాడుతూ విద్యార్థుల ఫోటోలతో కూడిన సెల్ఫ్, అటెండెన్స్, బోర్డును తయారు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తొలుత పాఠశాలలోకి ప్రవేశించేటప్పుడు విద్యార్థులు తమ ఫోటోలను స్లైడింగ్ ద్వారా వారికి వారే వారి ఫోటోలను గుర్తించి వారి స్వీయ హాజరు వేసు కుంటారన్నారు. ఈ సెల్ఫ్, అటెండెన్స్, బోర్డు ద్వారా తరగతుల వారీగా ఎంత మంది హాజరైనారు. అన్న విషయాన్ని తెలుసుకొనుటకు సులభతరం అవుతుందన్నారు. తరగతుల వారీగా రాని పిల్లలను అదే తరగతులలో ఉన్న పిల్లలు వెంటనే సులువుగా గుర్తిస్తారన్నారు. స్వీయ హాజరు బోర్డు గురించి పిల్లలకు, తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవం నాడే అవగాహన కల్పించడం జరిగిందని, మరల వారికి తిరిగి నేడు వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి సెల్ఫ్, అటెండెన్స్, బోర్డులు పిల్లలకు ఆసక్తికరంగా ఉంటాయన్నారు. దీంతో విద్యార్థులు సమయానికి పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తిని చూపుతారన్నారు. ఈ విధానం వల్ల పాఠశాలకు విద్యార్థులు అధిక శాతం హాజరయ్యేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ విధానం విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఎంతో లాభసాటిగా ఉంటుందని, దీంతో మంచి క్రమ శిక్షణ అలవడుతుందని ఆయన పేర్కొన్నారు. సెల్ఫ్, అటెండెన్స్, బోర్డు విధానం పై పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చక్కటి అవగాహన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్కె మౌలాలి కల్పించారు.








# మార్టూరు సమగ్రాభివృద్ధికి కృషి
# ఇంటింటికి తెలుగుదేశంలో ఎమ్మెల్యే ఏలూరి

**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, ఆగస్టు 16)**
మార్టూరు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆదివారం మార్టూరులో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలను కలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్లను, పర్చూరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునఃప్రారంభించడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. పర్చూరు నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర రంగాల్లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు నక్కల రాఘవ, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి, కారంచేడు మండల అధ్యక్షుడు షేక్ ఖాసిం సాహెబ్, ఆదినారాయణ, రజాక్, హరిబాబు, రవి, తెలుగు మహిళ మార్టూరు మండల అధ్యక్షురాలు ఉప్పుటూరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.





## మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, రామాంజనేయులురెడ్డి

**నూతన కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే ఏలూరి**
**పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సూచన**





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 16)**
తెలుగుదేశం పార్టీ చిన్నగంజాం మండల నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరహరి శ్రీనివాసరావు, సూరని రామాంజనేయులు రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కమిటీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నూతన కమిటీని ప్రకటించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలియజేశారు. పార్టీ అధిష్ఠానం సూచనలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా శ్రీనివాసరావు నరహరి, ప్రధాన కార్యదర్శిగా సూరని రామాంజనేయులురెడ్డి, ఉపాధ్యక్షుడిగా వడ్లమూడి సాంబశివరావు నియమితులయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా అసోది అంజిరెడ్డి, బెల్లంకొండ రమేష్, కొడూరి శ్రీను, కార్యదర్శులుగా బరేపు యాకోబు, బెజ్జం కృష్ణంరాజు, ప్రళయకారి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వంకాయలపాటి అంజిబాబు, నియమితులయ్యారు.

## బీసీ రక్షణ చట్టం ఎందుకు తీసుకురాలేదు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 16)**
గత ఎన్నికల సందర్భంగా బీసీ రక్షణ చట్టం తీసుకువస్తామని ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేటికీ ఎందుకు చట్టాన్ని తీసుకు రాలేదని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ప్రకటించినటువంటి తెలుగుదేశం పార్టీ నేటికీ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని 50 సంవత్సరాలకే బీసీలకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. నూటికి 50 శాతంగా ఉన్న బీసీలను దగా చేయటం తెలుగుదేశం పార్టీకి మంచిది కాదని తెలిపారు. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయటానికి వేల కోట్లు ఏమన్నా అవసరమా అని ప్రశ్నించారు. వెంటనే బీసీలకు ఇచ్చిన హామీలను అమలుపరచకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఏ విధంగా ముందుకు వెళ్లి గెలుస్తారని ప్రశ్నించారు.

## ప్రభుత్వం తక్షణమే కరవు సహాయక చర్యలు చేపట్టాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ప్రకాశం జిల్లా కమిటీ ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం తక్షణమే కరవు సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా ఎల్‌నినో పరిస్థితుల వల్ల ప్రకాశం జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో రాయలసీమ తరువాత అత్యంత తక్కువ వర్షపాతం పడే జిల్లా ప్రకాశం. ఈ సంవత్సరంలో 60% పైగా వర్షపాతం తక్కువ ఉంది. ఈ ప్రభావం జిల్లాలోని రైతులు, వ్యవసాయ కూలీలపై తీవ్రంగా ఉంది. వ్యవసాయ పనులు ప్రారంభం కావలసిన సమయంలో కూలీలకి పనులు లేక వలసలు వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పశువులకి, గొర్రెలు, మేకలకి మేత లేక పశువుల గ్రాసానికి లేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే చర్యలు ప్రారంభించాలని ఎరువులకి సబ్సిడీతో మేత, గ్రాసం పంపిణీ చేయాలని, చెరువులకి, కుంటలకి త్రాగునీరు నింపాలని, గ్రామాల్లో ఉపాధి హామీ పని 200 రోజులకి పెంచి వేతనం రూ.600లు చెల్లించాలని, రైతులకు పూర్తి సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేయాలని, వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని పాత రుణాలకి వడ్డీ మొత్తం ప్రభుత్వమే భరించాలని, నీటి కుంటలు, చెక్ డ్యామ్‌లను గ్రామాల్లో నిర్మించాలని కోరుతూ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జుజ్జూరి జయంతి బాబు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పమిడి వెంకట్రావు అధ్యక్షత వహించారు. జిల్లా కమిటీ సభ్యులు మాబు, అబ్బూరి వెంకటేశ్వర్లు, తూబాటి శ్రీకాంత్, కనపర్తి సుబ్బారావు, బెజవాడ శీను, పంటా ఏడుకొండలు, వేజండ్ల సింగయ్య, వి బ్రమ్మయ్య, నల్లూరి వెంకట్ నరసింహం, గాలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**బద్వేల్ ఏఎంసీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ**

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 16)**
పోరుమామిళ్లలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధి సుధాకర్ సాయిరాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యూట్ బ్యాగ్స్ శిక్షణా సంస్థను బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఛైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని, కుటుంబ పోషణలోనూ, సమాజాభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ బ్యాగ్స్ వాడకాన్ని పూర్తిగా స్వస్తి చెప్పి, ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగ్స్ వాడేలా చైతన్యం తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు లక్ష్మి భవాని, సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధి సుధాకర్ సాయిరాం, బండి కృష్ణవేణి సాయిరాం, బ్యాంకు ప్రతినిధి, పోకల లక్ష్మి సాయిరాం, దుల్ల శ్రీనివాస్‌రెడ్డి, ధనలక్ష్మి, నాగేంద్ర, భరత్, తదితరులు పాల్గొన్నారు.








## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**అనాథ వృద్ధులకు అన్నదానం చేసిన సిరిగిరి వెంకట రమణ కుటుంబ సభ్యులు**

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఆగస్టు 16)**
పట్టణం సిద్ధవటం రోడ్ మేదర కాలనీలో నివాసం ఉండే సిరిగిరి వెంకటరమణ సతీమణి సునీత కుమార్తె అన్విక సిరి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం బద్వేల్ పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాథ వృద్ధులకు వారి కుటుంబ సభ్యులతో కలిసి పలువురికి రుచికరమైన భోజనం, పండ్లు తినుబండారాలు వారి చేతులమీదుగా పలువురికి వడ్డించి అనాథ వృద్ధుల బాగోగులు గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు సిరిగిరి వెంకటరమణ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వలన పలువురు వృద్ధులు చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు పలువురు అనాథ వృద్ధులు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



# కాపు, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల సమస్యల పై కీలక సమావేశం

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, ఆగస్టు 16)
కాపునాడు, రాష్ట్ర కాపు జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో కాపు సంఘాల ప్రతినిధుల కీలక సమావేశం విజయవాడలోని ఐవీ ప్యాలెస్‌లో ఆగస్టు 16వ తేదీన నిర్వహించారు. ఈ సమావేశానికి కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కాపు జేఏసీ జాతీయ గౌరవ అధ్యక్షులు చందు జనార్దన్‌తో పాటు వివిధ కాపు సంఘాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై సుదీర్ఘంగా చర్చించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర రంగాల్లో కాపు, బలిజ వర్గాల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యల పై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పోరాటాలు, ప్రభుత్వం పై తీసుకురావాల్సిన ఒత్తిడి తదితర అంశాల పై చర్చించి, పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. సమావేశం అనంతరం భవిష్యత్ కార్యాచరణను




ప్రకటించనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులు, ఆహ్వానితులైన ముఖ్య నాయకులు మరియు కాపు సంఘాల ప్రతినిధులతో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించబడింది.

### సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాపునాడు ఉపాధ్యక్షురాలు ఎన్ నిర్మల, రాష్ట్ర మహిళా కాపునాడు జాయింట్ సెక్రెటరీ గుమ్మడి శిరీష, కాపునాడు ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ వి కాశీ విశ్వనాథ్, రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పూల శ్రీను, తోటకూర వెంకటరావు, మహిళా జోన్ 4 అధ్యక్షురాలు కొల్లా భువనేశ్వరి, ప్రకాశం జిల్లా మహిళా కాపునాడు అధ్యక్షురాలు సుజాత, బాపట్ల పార్లమెంట్ మహిళా నాయకులు దీపకళ తదితరులు పాల్గొన్నారు. కాపు, బలిజ సామాజిక వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

# ఒడియా రాజుల ఆరామ క్షేత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 16)
అందరూ కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. స్థానిక అంజయ్య రోడ్డులో నూతనంగా నిర్మించిన ఒడియా రాజుల ఆరామ క్షేత్రాన్ని ఏపీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్‌తో కలిసి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఐక్యతతో ముందుకు సాగితే తమకు కావాల్సిన అభివృద్ధి పనులను సాధించుకోవచ్చన్నారు. ఒడియా రాజుల ఆరామ క్షేత్రం నిర్మాణంలో వివిధ వర్గాలకు చెందిన వారు భాగస్వాములుగా నిలవడం అభినందనీయమన్నారు. ఇప్పటికే పలువురు కలిసి ఆరామ క్షేత్రాలను నిర్మించుకున్నారని, మిగిలిన వారికి కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధికి ఐక్యత ఎంతో అవసరమని, అందరూ ఒకే మాటపై ముందుకు సాగితే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సాధించవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒడియా రాజుల గౌరవ అధ్యక్షురాలు తమ్మిశెట్టి రమాదేవి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు గుంజి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు సుబ్బారావు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని గుడికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 16)
మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో నూతనంగా వినాయకుని గుడి నిర్మాణాన్ని తర్లుపాడు మండల మాజీ ఎంపీపీ రావి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రుల ఆధ్వర్యంలో వారి సొంత స్థలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేద మంత్రోచ్చారణల మధ్య, శాస్త్ర యుక్తంగా పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రావి రత్నమ్మ, మాజీ జెడ్పీటిసి రావి భాషాపతిరెడ్డి, టిడిపి యువ నాయకుడు రావి కపిల్ అరుణ్‌కుమార్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సేవల పై క్యూ ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 16)






ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చన్నారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పిజిఆర్ఎస్ పోర్టల్ కు ఫీడ్ బ్యాక్ చేరుతుందన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పిజిఆర్ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పిజిఆర్ఎస్‌లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వితంతువులకు చీరలు అందజేసిన ఆర్ఎంపి సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, చినగంజాం, ఆగస్టు 16)
నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించి దేశభక్తిని చాటాలని గ్రామీణ వైద్యులు కట్టెబోయిన సుబ్బారావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మోటుపల్లి పంచాయితీ పరిధిలోని కుంకుడు చెట్లపాలెం గ్రామంలోని జాషువా ప్రార్థనా మందిరం నందు చినగంజాం మండలం పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపి సుబ్బారావు జెండా వందనం చేసి కేక్ కట్ అందరికీ పంచిపెట్టారు. యూనియన్ అధ్యక్షుడు జోసఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు సుబ్బారావు తన సొంత నిధులతో వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ యూనియన్ సభ్యులు, స్థానిక సంఘ క్రైస్తవ సహోదరి, సహోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో శెట్టివారిపల్లిలో మోడల్ క్రీడా మైదానం

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం





### ఎంఈఐఎల్ భాగస్వామ్యంతో శరవేగంగా మైదానం అభివృద్ధి

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు శెట్టివారిపల్లి ప్రజల కృతజ్ఞతలు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 16)
గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించి, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగంగా, మైదుకూరు పురపాలిక పరిధిలోని శెట్టివారిపల్లి గ్రామంలో అత్యాధునిక క్రీడా మైదాన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక చొరవ దిశానిర్దేశంతో ఎంఈఐఎల్ మేఘా ఇంజనీరింగ్ సంస్థ సామాజిక బాధ్యతతో జూ= ఈ మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే స్వయంగా ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రీడా మైదానం అందుబాటులోకి రావడంతో శెట్టివారిపల్లి మరియు పరిసర ప్రాంతాల యువతకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్ ట్రైనింగ్ తదితర ఆటల్లో సాధన చేసేందుకు అద్భుతమైన వేదిక లభించనుంది. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేకు గ్రామస్థుల యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, గ్రామాభివృద్ధికి మరో ముందడుగుగా ఈ క్రీడా మైదానాన్ని మంజూరు చేయించి అభివృద్ధి పనులు వేగవంతం చేసినందుకు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కి శెట్టివారిపల్లి గ్రామ ప్రజలు, క్రీడాకారులు, యువత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బి మఠంలో ఘోరం

## నిద్రపోతున్న అన్నను గొడ్డలితో నరికి చంపిన తమ్ముడు





(షణ్ముఖ వెలుగు, బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 16)

మద్యం మహమ్మారి ఒకే ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. తోడబుట్టిన అన్ననే తమ్ముడు గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేసిన ఘోర సంఘటన బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రజక అన్నదాన సత్రానికి సమీపంలో నివాసముంటున్న వజ్రాల సుబ్బారాయుడు, హైమావతి దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు వజ్రాల వెంకటసుబ్బయ్య, చిన్న కుమారుడు వజ్రాల సురేష్. వీరిద్దరూ మద్యానికి బానిసై పనిపాటలు మాని తల్లి వద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఇంట్లో అన్న వెంకటసుబ్బయ్య నిద్రపోతుండగా, తమ్ముడు సురేష్ ఒక్కసారిగా గొడ్డలితో తీవ్రంగా నరికి చంపేశాడు. విషయం తెలుసుకున్న వెంటనే మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్, స్థానిక ఎస్సై శివప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హత్యకు గల కారణాలపై స్థానికులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అన్ని కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పులివెందుల, ఆగస్టు 16)

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందులలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా స్థానిక తన కార్యాలయంలో ఆయన ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉన్నారు. ఎనియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన పలువురు ప్రజల నుంచి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వయంగా వినతిపత్రాలు, అర్జీలను స్వీకరించారు. బాధితులు తెలిపిన సమస్యలను ఓపిగ్గా అడిగి తెలుసుకున్న ఆయన, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నియోజకవర్గంలో నిర్వహించిన పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నా రు. అలాగే పలువురు నాయకులు, కార్యకర్తల గృహాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# నియోజకవర్గంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 16)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మైదుకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వనిపెంట గ్రామంలో మాజీ సర్పంచ్ మనవరాలి వివాహం మైదుకూరు మండలం వనిపెంట గ్రామంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన మాజీ సర్పంచ్ గౌస్ రాజం మనవరాలి నికా వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందజేశారు. బ్రహ్మంగారి మఠం మండలం భాకరాపేట పంచాయతీ పరిధిలోని గోపవరం గ్రామంలో నిర్వహించిన వివాహ మహోత్సవానికి రఘురామిరెడ్డి హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను కలిసి ఆశీర్వాదాలు అందించారు. ఖాజీపేట మండలం సన్నపల్లె గ్రామానికి చెందిన తుమ్మలూరు వీరారెడ్డి, సావిత్రి దంపతుల కుమార్తె సాయి వైష్ణవి, డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణారెడ్డిల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం, రఘురామిరెడ్డి తుమ్మలూరు కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డితో పాటు వైసీపీ రాష్ట్ర ఐటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ పాలకొలను లక్ష్మీ నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రాఘవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, బి మఠం మండల కన్వీనర్ రత్న కుమార్, ఖాజీపేట మాజీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ డిఎల్ శ్రీనివాసరెడ్డి, సన్నపల్లె మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, ఏటూరు మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, కూనవారిపల్లి సుబ్బారెడ్డి, కనపర్తి సుబ్బారెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, పైడాల శ్రీనివాస్‌రెడ్డి, బి మఠం రమణారెడ్డి, మూలే భరత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏపిజిఈఏ అధికార గుర్తింపు దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 16)

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పని చేస్తూ ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఏపిజిఈఏ సాటి మరొకటి లేదని జిల్లా ఏపిజిఈఏ జిల్లా అధ్యక్షుడు జివివి రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం బాపట్ల ఏపిజిఈఏ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జివివి రాఘవరెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యదర్శి జి రవికుమార్ పర్యవేక్షణలో అధికార గుర్తింపు దినోత్సవన్ని ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి రాష్ట్ర అధ్యక్షుడు సూర్యానారయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జివివి రాఘవరెడ్డి మాట్లాడుతూ కె ఆర్ సూర్యనారాయణ అధినాయకత్వంలో స్థాపించిన ఏపిజిఈఏ సంఘం నేడు గుర్తింపు దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది అని ఈ సందర్భంగా బాపట్ల లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి జి రవికుమార్ మాట్లాడుతూ తాలుకా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏపిజిఈ ఏ సంఘం సభ్యులు ఉద్యోగ సేవలో ముందున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, పెన్షనర్, మహిళా విభాగాలకు, అనుబంధ సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లాశాఖ సభ్యులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయ్‌కి ఘన నివాళులు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 16)

వాజ్ పేయ్ అసాధారణ రాజనీతిజ్ఞుడని, ఆయన సేవలు దేశాన్ని బలోపేతం చేశాయని చిన్నగంజాం బిజెపి మండల అధ్యక్షుడు ఉలిచి రాజేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని స్థానిక బిజెపి కార్యాలయం నందు అటల్ బిహారీ బిహారి వాజ పేయ్ వర్ధంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉలిచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఉలిచి ఏసుబాబు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి భారతదేశ 10వ ప్రధానమంత్రి, ప్రముఖ రాజనీతిజ్ఞుడు, కవి, భారతీయ జనతా పార్టీ సహ వ్యవస్థాపకుడు. ఆయన మూడు సార్లు దేశ ప్రధానిగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ 1 శిఖరం కోటయ్య, హర్ ఘర్ తిరంగ్ జిల్లా కో కన్వీనర్ మెట్టు వెంకట సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అనుమాలశెట్టి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మోటుమర్రి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న అన్నా కృష్ణ చైతన్య



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు16)

మార్కాపురం నియోజకవర్గంలో ప్రఖ్యాతిగాంచిన తుమ్మలచెరువు హజ్రత్ఖాసీం స్వాముల దర్గాలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నారాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈయనతో పాటు మండల వైసీపీ పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com